31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా

శుక్రవారం 22 మే 2026 పేజీలు : 8

### చివరి గింజ వరకు మద్దతు ధరతో

# పంట కొనుగోలు చేస్తాం

-రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావద్దు
- రైతు సంక్షేమానికే ప్రభుత్వ ం అధిక ప్రాధాన్యత
-వరి, మొక్కజొన్న పంటలను చివరి గింజ వరకు మద్దతు ధరతో కొనుగోలు చేస్తాం
-కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు సిద్ధం
-రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి), మే-21:** రైతులు పండించిన వరి, మొక్కజొన్న పంటలను చివరి గింజ వరకు కనీస మద్దతు ధర (ఎంఎస్పీ)తో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన వ్యవహారాల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని, రైతు సంక్షేమమే ప్రభుత్వ అత్యున్నత ప్రాధాన్యత -2లో

# వైభవంగా సరస్వతి అంత్యపుష్కరాలు ప్రారంభం









**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (జయశంకర్ భూపాలపల్లి),మే 21 :** శ్లో॥ ప్రణీత వరదా వైణ్య గౌతమీచ సరస్వతి॥ సద్యః పంచ వహం త్య్రత ప్రయాగా త్కోటి శోధికం ॥కాళేశ్వరం త్రివేణి సంగమం వేద మంత్రోఛ్ఛారణలతో మారు మ్రోగింది. దక్షిణాది రాష్ట్రాల్లోనే ఏకైక క్షేత్రం అంతర్వాహినిగా ప్రవహిస్తున్న సరస్వతి సంగమంలో గురువారం ఉదయం 5.43 నిమిషాలకు పుష్కరాలు లాంఛనంగా ప్రారంభం అయ్యాయి. గురువారం వేకువ జామునే త్రివేణి సంగమ తీరాన సరస్వతి నదికి పుష్కరుడిని ఆహ్వానించే కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. త్రివేణి సంగమ క్షేత్రం, త్రిలింగ క్షేత్రం అయిన కాళేశ్వరం అత్యంత -2లో









# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 21 :** ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని, రైతులకు ఇబ్బంది కలుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్ల సేకరణ ప్రక్రియ పర్యవేక్షణలో భాగంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ గురువారం జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలంలోని కలికోట, అంబారి పేట, తాండ్రియాల, గంబీర్ పూర్ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యాన్ని మ్యాచర్ వచ్చిన వెంటనే ఆలస్యం లేకుండా తూకం వేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ధాన్యం తూకం, నిల్వ మరియు రవాణా ప్రక్రియల్లో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, రైతులకు సమగ్ర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డాటా ఎంట్రీ ఆన్లైన్ చేసి రైతులకు ఖాతాలో డబ్బులు జమ అయ్యే విధంగా చుడాలన్నారు. మిల్లుల వద్ద త్వరగా అన్లోడింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసు కోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. అలాగే రైతులు విక్రయించిన ధాన్యం సకాలంలో మిల్లులకు చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. కోరుట్ల ఆర్డీవో జివాకర్ రెడ్డి, డిసిఓ మనోజ్ కుమార్, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ లక్ష్యం మేరకు

# ఉపాధి హామీ పనులు చేయాలి

-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
-ఉపాధి హామీ పనులు, ధాన్యం కొనుగోలు కేంద్రంలో పరిశీలన



**చురకలు ప్రతినిది సిరిసిల్ల మే -21:** ప్రభుత్వ లక్ష్యం మేరకు ఉపాధి హామీ పనులు చేయించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. తంగళ్లపల్లి మండల కేంద్రంలోని ఊర చెరువులో జల సంచాయ్ - జన్ భాగిదారి కింద ఉపాధి హామీ పనులు కొనసాగుతుండగా, గురువారం జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రభుత్వ లక్ష్యం మేరకు కూలీలకు ఉపాధి హామీ కింద ఉపాధి హామీ కల్పించాలని సూచించారు. ప్రతి రోజూ 150 మంది పనికి వచ్చేలా చూడాలని ఆదేశించారు. పని చేసే చోట నీడ సదుపాయం, తాగు నీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటు లో ఉండాలని సూచించారు. నిరక్షరాస్య కూలీలు ఉల్లాస్ కింద చదువు నేర్చుకోవాలని పేర్కొన్నారు.రానున్న ఖరీఫ్ సీజన్లో రైతులు సన్న వడ్లు సాగు చేయాలని పిలుపు నిచ్చారు.

**కొనుగోలు కేంద్రంలో తనిఖీ**

తంగళ్లపల్లి మండలకేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తనిఖీ చేశారు. ఇప్పటి దాకా ధాన్యం ఎంత వచ్చింది? ఎంత కొనుగోలు చేశారు? ఎంత ఏ రైస్ మిల్లుకు తరలించారో -2లో

## పాత్రికేయులకు సన్మానం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 21 :** మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీని విద్యార్థి నాయకుడు డిగంబర్ గురువారం సన్మానించారు. మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడుగా ఎన్నికైన కొడారి మల్లేష్ యాదవ్,ప్రధాన కార్యదర్శి మహవాది సతీష్ కుమార్ ను గురువారం మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ లో మంథని విద్యార్థి నాయకుడు డిగంబర్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్రికలు సమాజంలో కీలకమైన పాత్ర వహిస్తాయని,ప్రజా సమస్యలను ప్రభుత్వాలకు, అధికారులను చేరవేయడంలో మీడియా ఫోర్త్ స్టేట్ గా పనిచేస్తుందన్నారు. డివిజన్ ప్రెస్ క్లబ్ రిపోర్టర్ లు ప్రజా సమస్యలపై స్పందిస్తూ,సమస్యల పరిష్కారంలో చొరువా చూపుతోందని కొనియాడారు. ఈ సందర్భంగా పాత్రికేయులు కాసర్ల శంకర్, ఏగోలపు సంతోష్ గౌడ్, మాదేశి శ్రావణ్ కుమార్, నాంపల్లి శ్రీనివాస్ లను సన్మానించారు.

## పంట పొలాల్లో ఎగిసిపడిన మంటలు

**-అగ్నికి ఆహుతైన వ్యవసాయ మోటార్లు**

**-బెల్లంపల్లి మండలం పెరికపల్లిలో ఘటన**



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, మే 21 :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం లోని పెరిక పల్లి, దూగినేపల్లి గ్రామాల మధ్యగల పంట పొలాల్లో గురువారం సాయంత్రం అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి.ఒక్కసారిగా మంటలు పెరగడంతో పొలాల్లో ఉన్న రైతుల బోర్వెల్స్, ప్లాస్టిక్ పైపులు పెద్ద ఎత్తున అగ్నికి ఆహుతయ్యాయి. స్థానిక రైతులు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. ఫైర్ ఇంజన్ తో సిబ్బంది సంఘటన ప్రాంతానికి చేరుకునేసరికి పంట పొలాల్లో మంటలు పెద్ద ఎత్తున చెలరేగి భారీ నష్టం వాటిల్లింది. స్థానికుల సహకారంతో ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పీ వేశారు. విషయం తెలుసుకున్న బెల్లంపల్లి తహసిల్దార్ లావుడియ కృష్ణ అగ్నికి అంటుకున్న పంటలతో పాటు, పూర్తిగా కాలిపోయిన పంపు మోటార్లను పరిశీలించారు. సంఘటన స్థలాన్ని పరిశీలించిన వారిలో జిపిఓ దాసు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రమేష్, ఉప సర్పంచ్ సల్లూరి వినోద్ కుమార్, సల్లూరి శ్రీనివాస్, కోట వెంకటస్వామి, సల్లూరి రమేష్, రెండు గ్రామాలకు చెందిన బాధిత రైతులు ఉన్నారు.

### చివరి గింజ వరకు మద్దతు ధరతో

## పంట కొనుగోలు చేస్తాం

**మొదటి పేజీ తరువాయి.....** అని మంత్రి పేర్కొన్నారు. రైతులు పండించిన మొత్తం పంటను మద్దతు ధరతో కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు చేపట్టిందని తెలిపారు. గతంలో వివిధ కారణాలు చూపిస్తూ బస్తాకు 5 నుంచి 10 కిలోల కోతల పరిస్థితులు ఉండేవని, కానీ ప్రస్తుత ప్రభుత్వ పాలనలో అలాంటి కోతలు, పరిమితులు అనుమతించబోమని స్పష్టం చేశారు. రైతులు పండించిన చివరి గింజ వరి, మొక్కజొన్నను కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు.కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు అవసరమైన లారీలు, రవాణా ఏర్పాట్లు ప్రభుత్వం సిద్ధం చేసిందని మంత్రి వెల్లడించారు. అలాగే హమాలీలు, గన్నీ సంచులు, టార్పాలిన్ కవర్లు తదితర మౌలిక సదుపాయాలు కూడా సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు.రైతులు కొంత సహనంతో అధికారులకు సహకరించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. అనవసర ఆందోళనలకు గురై తక్కువ ధరలకు పంటను అమ్ముకోవద్దని రైతులకు సూచించారు.

.

# అత్యంత వైభవంగా సరస్వతి అంత్య పుష్కరాలు ప్రారంభం

**మొదటి పేజీ తరువాయి....** అరుదైన ఘట్టానికి వేదికగా నిలిచింది. ఇప్పటి వరకూ సాంప్రాదాయానికే పరిమితమైన సరస్వతి అంత్య పుష్కరాలు ఈ సారి అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది.

గణపతి పూజతో...

గోదావరి, ప్రాణహిత, అంతర్వాహిని సరస్వతి నది ఉద్భవించిన ప్రాంతంలో గురువారం ఉదయం 5.43 గంటలకు సరస్వతి నది అంత్య పుష్కరాలు అంగ రంగ వైభవం గా ప్రారంభం అయ్యాయి. గోదావరి పుష్కరాల సమయంలో (వీఐపీ ఘాట్) సరస్వతి ఘాట్ లో సరస్వతి నది పుష్కరాలను నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ఆయన సతీమణీ దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, భూపాలపల్లి, రంగారెడ్డి ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణ రావు, మల్ రెడ్డి రంగారెడ్డి, ట్రేడింగ్ కార్పోరేషన్ ఛైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డిలతో పాటు పలువురు ప్రముఖులు త్రివేణి సంగమ క్షేత్రంలో సరస్వతి అంత్య పుష్కర వేడుక ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. విఘ్నాధిపతి అయిన విఘ్నేశ్వరునికి తొలి పూజలు చేసిన తరువాత సరస్వతి నది అంత్య పుష్కర మహోత్సవ వేడుకలకు అంకురార్పరణ చేశారు.

పీఠాధిపతిచే...

అత్యంత అరుదైన సరస్వతి పుష్కరాల సందర్భంగా త్రివేణి సంగమంలో పుష్కర స్నానలను కూడా నిర్వహించారు. కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి పుష్కర స్నానాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సరస్వతి నదికి ప్రత్యేక పూజలు నిర్వహించారు వేద పండితులు. అనంతరం శ్రీ కాళేశ్వర మక్తీశ్వర స్వామిని, శ్రీ శుభానంద దేవిని, సరస్వతి మాతను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ పుష్కరాలు నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్, ఎస్పి నేతృత్వంలోని జిల్లా యంత్రాంగం గత కొన్ని రోజులుగా అవిశ్రాంతంగా శ్రమించి భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి పుష్కర స్నానాలు ఆచరించి చదువుల తల్లి సరస్వతి మాతా అశీస్సులు పొందాలని ఆయన ఆకాంక్షించారు.

### ప్రభుత్వ లక్ష్యం మేరకు

## ఉపాధి హామీ పనులు చేయాలి

**మొదటి పేజీ తరువాయి....** ఆరా తీశారు. కొనుగోలు చేసిన ధాన్యం వెంట వెంటనే రైస్ మిల్లులు, గోదాములకు తరలించాలని, ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు వాహనాలు సమకూర్చాలని సూచించారు.పరిశీలనలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, డీసీఎస్ఓ బుచ్చిబాబు, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, సహకార అధికారి రామకృష్ణ, సర్పంచ్ లక్ష్మీరాజం, ఎంపీడీఓ రమేష్, ఇంచార్జి తహసీల్దార్ మురళి తదితరులు పాల్గొన్నారు.

## కల్వచర్ల స్మశాన వాటికకు విద్యుత్ సౌకర్యం

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 21.** రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని రాళ్లమాటు వద్ద ఉన్న స్మశాన వాటికకు ఈరోజు సింగిల్ ఫేస్ విద్యుత్ సరఫరా అందించే కార్యక్రమం గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించబడింది.స్మశాన వాటికలో విద్యుత్ సౌకర్యం కల్పించడం ద్వారా గ్రామ ప్రజలకు అవసరమైన సమయంలో మెరుగైన సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి. ఈ విద్యుత్ సరఫరా ఏర్పాటు కోసం సహకరించిన స్థానిక మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి, మంథని డివిజన్ విద్యుత్ శాఖ డి ఈ ప్రభాకర్ కి, ఏడి వెంకటరమణ కి, ఏయ్మహేందర్ రెడ్డి కి, లైన్మెన్ ఆకుల శ్రీనివాస్ కి సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి గారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రజోపయోగ కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలియజేశారు.

### పెద్దపల్లి, సుల్తానాబాద్‌లలో

# కిశోర బాలికల ఉచిత ఆరోగ్య శిబిరాలు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 21:** కిశోర బాలికల సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా మెప్మా ఆధ్వర్యంలో పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన ఎస్.ఎచ్.జి. గ్రూప్ సభ్యుల పిల్లలు అయిన కౌమార దశ బాలికలకు ప్రత్యేక ఆరోగ్య స్క్రీనింగ్ శిబిరాలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ గురువారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అదేవిదంగా గురువారం సుల్తానాబాద్‌లోని వాసవి భవన్‌లో నిర్వహించిన కిషోర బాలికల ఆరోగ్య శిబిరానికి కూడా ఆయన ముఖ్య అతిథిగా హాజరై వైద్య సేవలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రమోద్ కుమార్



మాట్లాడుతూ, కిశోర బాలికల్లో వచ్చే శారీరక మార్పులు, ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించడానికి ఈ శిబిరాలు ఎంతో దోహదపడతాయన్నారు. ఈ శిబిరాల్లో హిమోగ్లోబిన్, ఆర్ బి ఎస్, బి.ఎం.ఐ. వంటి పరీక్షలను పూర్తిగా ఉచితంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పరీక్షల అనంతరం వచ్చే రిపోర్టుల ఆధారంగా బాలికలకు అవసరమైన తదుపరి వైద్య చికిత్సలు, మందులను ఉచితంగా అందజేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఇదే వేదికగా బాలికలకు ఋతుక్రమ పరిశుభ్రత పై ప్రత్యేక అవగాహన కల్పించారు. ప్రతి కిశోర బాలిక వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, పోషకాహారం తీసుకోవడం ద్వారా రక్తహీనత వంటి సమస్యల నుండి బయటపడవచ్చని వైద్యులు అవగాహన కల్పించారు.

**పాల్గొన్న అధికారులు, సిబ్బంది:**

పెద్దపల్లి మున్సిపాలిటీలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ స్ఫూర్తి, డాక్టర్ సౌమ్యలతో పాటు ఇతర వైద్య మరియు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు. అలాగే సుల్తానాబాద్ వాసవి భవన్‌లో జరిగిన శిబిరంలో డాక్టర్ ఉదయ్, స్థానిక వైద్య బృందం మరియు మెప్మా సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గంజాయి విక్రయించిన తాగిన కఠిన చర్యలు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 15 :** గ్రామాల్లో గంజాయి విక్రయించిన సేవించిన కఠిన చర్యలు తప్పవని కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ హెచ్చరించారు. గురువారం కమాన్ పూర్ మండల కేంద్రంలోని హోటల్లు పాన్ షాపులను జాగిలంతో తనిఖీ



చేశారు.గంజాయి,మాదక ద్రవ్యాల నియంత్రణ మరియు ప్రజల్లో అవగాహన పెంపు లక్ష్యంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి లోని నార్కోటిక్ డాగ్ స్క్వాడ్,యాంటీ నార్కోటిక్స్ వింగ్, కమాన్ పూర్ సమన్వయంతో ఎస్సై కొట్టే ప్రసాద్ ఆధ్వర్యంలో కమాన్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలు బస్టాండ్ ప్రాంతంలో మరియు పాన్ షాపులు, వివిధ కిరాణా షాపులు, కూడళ్ల వద్ద ఆయాపరిసరాలు తనిఖీలు చేపట్టారు.

# వినియోగదారులకు మరింత చేరువగా టిజిఎన్పీడీసీఎల్ యాప్

**-జగిత్యాల టిజిఎన్ పిడిసిఎల్ ఎస్ఈ సుదర్శనం**




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 21 :** వినియోగదారులకు మరింత చేరువై, సాంకేతిక పరంగా మరిన్ని సేవలను జోడిస్తూ టిజిఎన్పీడీసీఎల్ యాప్ను రూపొందించడం జరిగిందని, వినియోగదారుల సౌకర్యార్థం 28 ఫీచర్లతో ఈ యాప్ అందుబాటులో ఉందని జగిత్యాల సర్కిల్ సూపరిండెంట్ ఇంజనీర్ బి.సుదర్శనం పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ యాప్లో కన్స్యూమర్ గ్రీవెన్సెస్,న్యూ కంప్లైంట్, వినియోగదారులు తమ విద్యుత్ సమస్యలను నేరుగా యాప్లో నమోదు చేసుకోవచ న్నారు.మీటర్ నంబర్,సమస్య వివరాలు నమోదు చేస్తే సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పరిష్కరిస్తారు.విద్యుత్కు సంబంధించిన అన్ని రకాల ఫిర్యాదులు చేసుకునే సౌకర్యం కల్పించామన్నారు. ఫిర్యాదు చేసిన సమస్య పరిష్కార స్థితిని యాప్ ద్వారా తెలుసుకోవచ్చన్నారు. వినియోగదారులు తమ సర్వీస్ నంబర్ నమోదు చేసి నెలవారీ విద్యుత్ బిల్లులను సులభంగా, వేగవంతంగా, సురక్షితంగా చెల్లించవచ్చన్నారు. కేవలం రెండు నిమిషాల్లో చెల్లింపు పూర్తి చేయవచ్చని, డిజిటల్ చెల్లింపుల ద్వారా సమయం ఆదా అవుతుందన్నారు. గతంలో చెల్లించిన విద్యుత్ బిల్లుల వివరాలను ఇందులో చూడవచ్చని, ప్రతి నెల విద్యుత్ వినియోగం ఎంత పెరిగిందో తెలుసుకొని విద్యుత్ పొదుపు చర్యలు తీసుకోవచ్చన్నారు. వినియోగదారుల బిల్లు సమాచారం సర్వీస్ నంబర్ నమోదు చేసి బిల్లు వివరాలు,చెల్లించాల్సిన మొత్తం తదితర సమాచారాన్ని తెలుసుకోవచ్చన్నారు. ఆన్లైన్ ద్వారా చెల్లించిన బిల్లుల పూర్తి వివరాలు ఇందులో అందుబాటులో ఉంటాయన్నారు.ఎక్కడైనా విద్యుత్ సంబంధిత ప్రమాదం లేదా సమస్య గమనించినట్లయితే లొకేషన్తో పాటు ఫోటో తీసి యాప్ద్వారా పంపవచ్చన్నారు.సమాచారం నేరుగా సంబంధిత అధికారికి చేరి వెంటనేచర్యలు తీసుకుంటారన్నారు.కొత్త విద్యుత్ కనెక్షన్కు అవసరమైన పూర్తి వివరాలు,దరఖాస్తు విధానం ఇందులో అందు బాటులో ఉంటుందన్నారు.విద్యుత్ మీటర్ పేరు మార్పు,లోడ్ పెంపు లేదా తగ్గింపు సంబంధిత వివరాలు మరియు దరఖాస్తు విధానం ఇందులో పొందు పరచబడిందన్నారు.హెచ్టి వినియోగదారులు తమ మొబైల్ నంబర్తో నమోదు చేసుకొని సర్వీసుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకోవచ్చన్నారు.డిమాండ్ నోటీసుచార్జీల చెల్లింపు కొత్త పనులకు సంబంధించిన ఎస్టిమేట్లు ,డిమాండ్ నోటీసు చార్జీలను ఆన్లైన్లో చెల్లించే సౌకర్యం కల్పించబడిందన్నారు. మీటర్ రీడింగ్ సక్రమంగా నమోదు కాలేదని భావించినట్లయితే వినియోగదారులు ఇందులో ఫిర్యాదు చేయవచ్చన్నారు.సంబంధిత అధికారుల వివరాలు, ఫోన్ నంబర్లు ఇందులో అందుబాటులో ఉంటాయని,సందేహాలు లేదా సమస్యల పరిష్కారం కోసం నేరుగా అధికారులను సంప్రదించవచ్చన్నారు. మొబైల్ ఆధార్, మొబైల్ నంబర్ లింక్ చేసుకోవడం ద్వారా ప్రతినెల బిల్లు సమాచారం నేరుగా ఫోన్కు అందుతుందన్నారు. వెంటనే యాప్ ద్వారా చెల్లింపులు చేయవచ్చన్నారు.వినియోగదారులు మీటర్ రీడింగ్ నమోదు చేస్తే అంచనా విద్యుత్ బిల్లు వివరాలు తెలుసుకోవచన్నారు.వివిధ విద్యుత్ ఉపకరణాలు ఎంత విద్యుత్ వినియోగిస్తాయో ఇందులో వివరించబడిందన్నారు. విద్యుత్ ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఇందులో పొందుపర్చారని,విద్యుత్ ప్రమాదకరమని ప్రతి ఒక్కరూ గుర్తించి స్వయంగా రిపేర్లు చేయకూడదని సూచించారన్నారు. సంస్థ అందిస్తున్న సేవలపై వినియోగదారులు తమ అభిప్రాయాలను పంచుకోవచ్చని,అందిన సూచనల ఆధారంగా మరింత మెరుగైన సేవలు అందించేందుకు అవకాశం ఉంటుందన్నారు.24/7 పనిచేసే టోల్ ఫ్రీ నంబర్లు ఇందులో అందుబాటులో ఉంటాయని, సమస్యల పరిష్కారం కోసం వినియోగదారులు 1912 నంబర్లను సంప్రదించవచ్చన్నారు.వినియోగదారులు తమ మొబైల్ ఫోన్లలో టిజిఎన్పీడీసీఎల్ యాప్ను డౌన్లోడ్ చేసుకొని పై సేవలను వినియోగించుకోవాలని,నాణ్యమైన సేవలు పొందుతూ సంస్థ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూపరిండెంట్ ఇంజనీర్ సుదర్శనం కోరారు.

# గంజాయి విక్రయిస్తే కఠిన చర్యలు : ధర్మపురి ఎస్ఐ జి.మహేష్



**చురకలు విలేకరి, ధర్మపురి, మే 21:** ధర్మపురి మండలం పరిధి లో గంజాయి అమ్మిన, వినియోగించిన చేసిన చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ధర్మపురి ఎస్ఐ గురక మహేష్ హెచ్చరించారు. గురువారం ధర్మపురి పట్టణంలో జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు, జగిత్యాల డీఎస్పీ పురుషోత్తం రెడ్డి సూచనలతో, ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎలపాటి రాంనర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో ధర్మపురి ఎస్సై మహేష్ పోలీస్ సిబ్బంది ట్రెయిన్డ్ డాగ్ స్క్వాడ్ సహాయంతో గంజాయి, ఇతర నిషేధిత మాదక ద్రవ్యాల కోసం విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మహేష్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం ప్రత్యేక చర్యలు కొనసాగుతున్నాయని జిల్లా వ్యాప్తంగా అంటి డ్రగ్స్,నార్కొటిక్ ప్రత్యేక సిబ్బంది బృందాలు గా ఏర్పడి ట్రెయిన్డ్ డాగ్ స్క్వాడ్ సహాయంతో ప్రతి మండలంలోని ప్రధాన ప్రాంతాలలో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్న నేపథ్యంలో, ధర్మపురి పట్టణంలోని ప్రధాన కిరాణా దుకాణాలు, టీ స్టాళ్లు, పాన్ షాపులు, అనుమానాస్పద ప్రాంతాలలో ప్రత్యేక తనిఖీ చేస్తున్నారు అని అందులో భాగంగా ధర్మపురి లో ప్రత్యేక తనిఖీ చేశామని తెలిపారు యువతకు ప్రత్యేక అవగాహన కల్పించారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తాయని, ఆరోగ్యంతో పాటు కుటుంబ మరియు సామాజిక జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతాయని తెలిపారు. అలాంటి నిషేధిత పదార్థాలకు దూరంగా ఉండాలని, ఎవరైనా గంజాయి విక్రయాలు లేదా వినియోగం నిర్వహిస్తున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.జిల్లాలో మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం ప్రత్యేక నిఘా కొనసాగుతుందని, గంజాయి విక్రయాలు, రవాణా లేదా వినియోగంలో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

# బడి బాటలో మజ్జిగ ప్యాకెట్స్ పంపిణీ



**చురకలు విలేకరి, కొడిమ్యాల, మే 21 :** కొడిమ్యాల మండలం హిమ్మత్రావుపేట గ్రామపంచాయతీలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పని ప్రదేశంలో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు పునుగోటి కృష్ణారావు మాట్లాడుతూ గ్రామంలో చదివే విద్యార్థులు అందరినీ ప్రభుత్వ పాఠశాలలోనే చదివిపించాలని అన్నారురాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తుందని, పాఠ్య పుస్తకాలు డ్రెస్సులు,మధ్యాహ్న భోజనంతో పాటు వచ్చే సంవత్సరం నుంచి అల్పాహారం కూడా అందిస్తున్నారని, తప్పకుండా గ్రామంలో గల తల్లిదండ్రులు అంగన్వాడి సెంటర్లు ప్రాథమిక పాఠశాలలో ఉన్నత పాఠశాలలకు విద్యార్థులను పంపాలని కోరారు. ఉపాధి హామీ ఉపాధి హామీ కూలీలు ఉదయం 6 గంటలకు పని ప్రదేశాలకు వచ్చి 11 గంటల లోగా కొలతల ప్రకారం పనిచే వెళ్లాలని ఎండలు ఎక్కువఉన్నాయన్నారు. గ్రామంలో ఎవరికైనా పశువుల షెడ్డులు ఇంకుడు గుంతలు వ్యవసాయ భూములలో కందకాలు వంటి పనులు అవసరం ఉన్న గ్రామపంచాయతీలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అనంతరం మజ్జిగ ప్యాకెట్ల పంపిణీలు చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనసూర్య, కార్యదర్శి భార్గవి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమాదేవి, టీచర్లు, అంగన్వాడీ టీచర్లు రాజమణి, సుశీల, లత, శిరీష లు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి



**చురకలు విలేకరి,మెట్పల్లి, మే 21 :** భారత మాజీ ప్రధానమంత్రి, రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ శ్రేణులు ఆయనకు ఘన నివాళులు అర్పించారు. స్థానిక రాజీవ్ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొమిరెడ్డి లింగారెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షులు జటిలింగం మాట్లాడుతూ..దేశ సాంకేతిక ప్రగతికి, ఆధునీకరణకు రాజీవ్ గాంధీ వేసిన పునాదులను కొనియాడారు.21వ శతాబ్దపు నవభారత నిర్మాణానికి ఆయన చేసిన సేవలు,ఐటీ రంగంలో తెచ్చిన విప్లవాత్మక మార్పులు ఎప్పటికీ చిరస్మరణీయమని వారు పేర్కొన్నారు.దేశం కోసం ఆయన చేసిన త్యాగాలను కాంగ్రెస్ శ్రేణులు ఎల్లప్పుడూ స్మరించుకుంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ పొట్ట ప్రేమ్, బండలింగాపూర్ మాజీ ఉపసర్పంచ్ గంగోలి బాలయ్య, రైతు నాయకులు పూడుకారపు ఈశ్వర్ రెడ్డి,పూడికారం గంగారెడ్డి,బాజిరెడ్డి మోహన్ రెడ్డి,ప్రముఖ న్యాయవాది వంగ వేణు తదితర కాంగ్రెస్ ముఖ్యనాయకులు,కార్యకర్తలు పాల్గొనినివాళులర్పించారు.

# ఆర్మీ సోల్జర్ కీసర గణేష్కు హవల్దార్ ప్రమోషన్

**-హర్షం వ్యక్తం చేస్తున్న మల్యాల గ్రామస్తులు**



**చురకలు విలేకరి, మల్యాల, మే 21 :** మల్యాల మండల కేంద్రానికి చెందిన ఆర్మీ సోల్జర్ కీసర గణేష్కు హవల్దార్గా ప్రమోషన్ లభించింది.2009 అక్టోబర్లో ఆర్మీలో జవాన్గా చేరిన గణేష్ 2021లో నాయక్ ర్యాంకుతో ప్రమోషన్ సాధించి విధులు విధులు నిర్వహిస్తుండగా,తాజాగా గణేష్కు హవల్దార్ గా పదోన్నతి లభించింది.గత 17 సంవత్సరాలుగా ఆర్మీలో వివిధ హోదాలలో విధులు నిర్వహిస్తున్న గణేష్ అంచలంచెలుగా ఎదిగి నాయక్ ర్యాంకు విధులు నిర్వహించిన గణేష్కు తాజాగా హవల్దార్గా ఎంపిక కావడం ఈ ప్రమోషన్ లభించడం పట్ల మల్యాల గ్రామప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.అంతేకాకుండా ప్రస్తుతం పశ్చిమ బెంగాల్ లో డ్యూటీ లో ఉన్న గణేష్ హవల్దార్ గా సెలెక్ట్ కావడం పట్ల అక్కడ ఆర్మీ లెఫ్టినెంట్ కల్నల్ కూడా అభినందించారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి



**చురకలు విలేకరి, ధర్మపురి, మే 21 :** ధర్మపురి పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలుముల లక్ష్మణ్ మాట్లాడుతూ, దేశ అభివృద్ధి, యువతకు అవకాశాల కల్పన, ఆధునిక భారత నిర్మాణంలో రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. దేశ ప్రగతికి ఆయన చేసిన కృషిని స్మరించుకుంటూ, ఆయన ఆశయ సాధనకు కట్టుబడి పనిచేస్తామని తెలిపారు.కార్యక్రమంలో ధర్మపురి మున్సిపల్ కౌన్సిలర్లు సంగి ఆనంద్,ఒజ్జల లక్ష్మణ్,వంకుడొతు విజయ్, సర్పంచులు రాందేని మోగిలి,దాసరి పురుషోత్తం, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కస్తూరి శ్రీనివాస్, సింహారాజు ప్రసాద్,రఫియోద్దీన్,అశెట్టి శ్రీనివాస్, గాజు సాగర్,గుడ్ల రవి,అప్పం తిరుపతి, బత్తిని నరేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మిల్లర్ల దోపిడీ అరికట్టి ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి

**-బిజెపి మండల అధ్యక్షులు కొమ్ముల రాజ్ పాల్ రెడ్డి**



**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్, మే 21 :** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మిల్లర్ల దోపిడీని అరికట్టి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలనీ భాజపా మండల అధ్యక్షులు కొమ్ముల రాజ్ పాల్ రెడ్డి అన్నారు. గురువారం భారతీయ జనతా పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని భాజపా నాయకులతో కలిసి తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా కొమ్ముల రాజు పాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతిగ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోకి వచ్చి దాదాపు నెల రోజులు గడుస్తున్న రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతో కొనుగోలు ప్రక్రియ సక్రమంగా జరుగకపోగా ఇప్పటికి కేవలం15 నుంచి 20శాతం వరకే కొనుగోలు జరిగాయని అన్నారు. సెంటర్లలో 40కిలోల బస్తాకు 43 కిలోలు తూకం అంటే ఒక క్వింటాలుకు 8 నుంచి 10కిలోల వరకు అదనంగా రైతుల కష్టాన్ని మిల్లర్లు దోచుకుంటున్నారని అకాల వర్షాలతో మిల్లర్ల దోపిడితో రైతు త్రివ్రంగా నష్టపోతున్నాడని ప్రభుత్వానికి రైతులపై చిత్తశుద్ధి ఉంటే యుద్ధ ప్రాతిపదికన ఎటువంటి కోతలు లేకుండా కొనుగోలు వేగవంతం చేయాలని గన్ని బ్యాగులను లారీలను ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శులు జంగిటి శ్రీధర్,మేడిచెల్మల రవి, మండల ఉపాధ్యక్షులు నలిమెల నరసింహారెడ్డి,ఎలేటి శ్రీనివాస్,బీజేవైఎం నాయకులు చిలివేరి మల్లేష్ యాదవ్, కిసాన్ మోర్చా నాయకులు కాటిపల్లి సురేష్ రెడ్డి,కుంట సాయి రెడ్డి,మొండి భూమేష్, హనుమన్లు తదితరులు పాల్గొన్నారు.

### యువతకు 18 ఏళ్లకే

# ఓటు హక్కు కల్పించిన ఘనత రాజీవ్ గాంధీదే



**చురకలు విలేకరి, రాయికల్, మే 21 :** ప్రజాస్వామ్యంలో యువతను భాగస్వామ్యం చేసేందుకు 21 ఏళ్ల కు ఉన్న ఓటు హక్కును 18 ఏళ్లకు తగ్గించిన ఘనత దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేనని కాంగ్రెస్ మండల అధ్యక్షులు రవీందర్ రావు అన్నారు.గురువారం రాయికల్ పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూల మాల వేసి, రెండు నిమిషాలు మౌనం పాటించి, నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని 61వసవరణ శాసనసభ,లోక్ సభలో ఓటు వేసే వయస్సును 21 నుండి18 సంవత్సరాలకు తగ్గించేందుకు భారత రాజ్యాంగంలోని 326వ ఆదికరణ సవరణ బిల్లును 1989 మార్చి28 న ఆమోదం చేశారన్నారు.ఐటీ పితామహుడు అతిపిన్న వయసులోనే భారతదేశాన్ని అగ్రరాజ్యాల సరసన నిలబెట్టిన గొప్పయోధుడని కొనియాడారు.ఆధునిక భారతావనికి పునాదులు వేసి అణగారిన బతుకుల్లో వెలుగులు నింపి, తుది శ్వాస వరకు దేశం కోసమే బతికిన మహానేత భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ అని పేర్కొన్నారు.స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించేందుకు కృషితో పాటు కేంద్రం నుండి నేరుగా స్థానికసంస్థలకు నిధులు అందించేందుకు మార్గం సుగమం చేశారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, కౌన్సిలర్ పల్లికొండ గంగాధర్,సర్పంచులు ప్రసాద్,భారతపు రాజేష్,పరాచ శంకర్,అంజి గౌడ్, కో ఆప్షన్ సభ్యులు ఇర్ఫాన్,నాయకులు కోల శ్రీనివాస్, బాపురపు నర్సయ్య,తంగేళ్ల రమేష్,గన్నే రాజరెడ్డి,తలారి రాజేష్,కడకుంట్ల లక్ష్మీ నారాయణ,అచ్యుతరావు,సుధవేణి మురళి,కొత్తపెల్లి గోపాల్,కాశవేని రాజేష్ ,మోహన్ రెడ్డి,శివ,రమేష్,బోదాసు జలపతి, కైరం స్వామి,చంద్రతేజ, కృష్ణయ్య, నిగ భూమేష్,మధు,భూమయ్య, రెబ్బాస్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# హెల్త్ కార్డుకు సంబంధించి సమాచారం



**చురకలు విలేకరి, జగిత్యాల, మే 21 :** హెల్త్ కార్డుల గురించి డేటా సేకరణలో భాగంగా తేదీ 19.05.2026 రోజున తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వులలో 2 వ పేరాలో కుటుంబ సభ్యులు మరియు వారి డిపెండెంట్ల ల గురించి తెలంగాణ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్స్ రూల్స్ 1972 సెక్షన్ 7లో ఉటంకించడం జరిగింది.ఉద్యోగ, ఉపాధ్యాయ, మరియు పెన్షనర్ లకు మన వైద్య సదుపాయాలు, డిపెండెంట్ల (ఆధారపడిన వారి) అర్హతలపై చాలా మంది ఉద్యోగులలో కొన్ని సందేహాలు ఉన్నాయి.ఆ సందేహాల నివృత్తి కి తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ ఇలా వివరించారు.తెలంగాణ మెడికల్ అటెండెన్స్ రూల్స్, 1972 లోని రూల్ 7 మరియు రూల్ 3(7) ప్రకారం ఉన్న పూర్తి స్పష్టత క్రింది విధంగా ఉంది:లిరూల్ - 7: ఉచిత వైద్య సదుపాయాలు, నిబంధనలు,

**ఉచిత చికిత్స అర్హత:** ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు మరియు వారి కుటుంబ సభ్యులు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా వైద్యం పొందేందుకు అర్హులు.

**రూల్ - 3(7): కుటుంబం అంటే ఎవరు?..**

వైద్య సదుపాయాలు పొందేందుకు కుటుంబ సభ్యులు/డిపెండెంట్లు గా క్రింది వారిని గుర్తిస్తారు :

**పురుష ఉద్యోగి అయితే:** భార్య, పూర్తిగా ఆధారపడిన తల్లిదండ్రులు, మరియు పిల్లలు.మహిళా ఉద్యోగి అయితే: భర్త, పూర్తిగా ఆధారపడిన తల్లిదండ్రులు, మరియు పిల్లలు.తల్లిదండ్రుల నిబంధన: తల్లిదండ్రులకు ఎలాంటి సొంత ఆదాయం లేదా ఆస్తి ఉండకూడదు. వారు పూర్తిగా ఉద్యోగిపైనే ఆధారపడి జీవిస్తున్నారని ఉద్యోగి డిక్లరేషన్ ఇవ్వాలి.

**దత్తత తల్లిదండ్రులు:** ఉద్యోగిని చట్టబద్ధంగా దత్తత తీసుకున్న తల్లిదండ్రులకు వైద్య సదుపాయం వర్తిస్తుంది. కానీ, దత్తత వెళ్లిన తర్వాత సదరు ఉద్యోగి యొక్క కన్నతల్లిదండ్రులకు ఈ సౌకర్యం వర్తించదు. వివాహిత కుమార్తెలు: పెళ్లయిన కుమార్తెలు భర్త సంరక్షణలోకి వెళ్తారు కాబట్టి వారు డిపెండెంట్లుగా పనికిరారు.అయితే, విడాకులు తీసుకున్న, భర్త వదిలేసిన లేదా వితంతువులైన కుమార్తెలు ఉద్యోగిపైనే ఆధారపడి ఉంటే వారికి వర్తిస్తుంది.కుమారులు వయోపరిమితి నిబంధనలు: కుమారులకు వైద్య సదుపాయం వర్తించాలంటే క్రింది నియమాలు తప్పనిసరి: వయోపరిమితి: కుమారుడి వయస్సు 25 సంవత్సరాల లోపు మాత్రమే ఉండాలి.ఉద్యోగ నిబంధన: సదరు కుమారుడు ఎలాంటి ఉద్యోగం చేయకుండా, సొంత ఆదాయం లేకుండా పూర్తిగా నిరుద్యోగి అయి ఉండాలి.

**గమనిక:** వయస్సు 25 ఏళ్లు దాటినా, లేదా ఆలోపే ఉద్యోగం వచ్చినా.. ఆ కుమారుడికి వైద్య సదుపాయాలు నిలిచిపోతాయి.వివాహ నిబంధన: కుమారుడికి వివాహం జరిగితే, వయస్సుతో సంబంధం లేకుండా అతను డిపెండెంట్ పరిధి నుండి తొలగించబడతాడు.

**మినహాయింపు (దివ్యాంగులైన కుమారులు):** కుమారుడు శాశ్వత శారీరక లేదా మానసిక వైకల్యంతో (పెర్మనెంట్ డిసబిలిటీ ) బాధపడుతూ, ఉద్యోగానికి అనర్హుడని మెడికల్ సర్టిఫికేట్ ఉంటే.. అతనికి ఎటువంటి వయోపరిమితి లేదు. 25 ఏళ్లు దాటినా అతను డిపెండెంట్‌గానే కొనసాగుతాడని హరి అశోక్ కుమార్ ఉద్యోగుల, పెన్షనర్ల సమాచారం కోసం వివరించారు.

## పరామర్శ



**చురకలు విలేకరి, కొడిమ్యాల, మే 21 :** కొడిమ్యాల మండలం నల్లగొండ గ్రామంలో అనారోగ్యంతో చనిపోయిన రేగుల మల్లవ్వ, కోలాపురం సురేష్ ల కుటుంబాల ను సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు పునుగోటి కృష్ణారావు పరామర్శించారు. మృతికి గల కారణాలను తెలుసుకున్నారు. వారి కుటుంబ సభ్యులను ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. వారి వెంట సర్పంచ్ లేగల రాజేశం, గోలి ఐలయ్య, మాజీ సర్పంచులు సులేమాన్, మల్లేశం, మహిపాల్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు నరసయ్య, మల్లయ్య, నవీన్, రాజే శ్వరి, సుకుమార్, సురేష్ పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి



**చురకలు విలేకరి, బీర్పూర్, మే 21 :** ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా వసతులు కల్పించాలని కోరుతూ గురువారం మండల బిజెపి నాయకులు తహసీల్దార్ సుజాతకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా టార్పిలిన్ కవర్లు, గన్నీ సంచులు అందుబాటులో ఉంచాలన్నారు. తూకం చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు పంపించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు గర్వకుర్తి రమేష్, సామల గంగాధర్,రఘువీర్‌రెడ్డి,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, కేంద్రీయ విద్యాలయ ఏర్పాటు స్థల పరిశీలన



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 21 :** జగిత్యాల రూరల్ మండలంలోని చల్గల్లో ఏర్పాటు చేయనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, కేంద్రీయ విద్యాలయం స్థలాన్ని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, డైరెక్టర్ జనరల్ వాలంతరి అనితతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఈ మేరకు చల్గల్ లో ఏర్పాటు చేయబోయే పాఠశాల నిర్మాణానికి సంబంధించిన ప్రణాళికలు, విద్యార్థులకు కల్పించాల్సిన మౌలిక వసతులు, భవన నిర్మాణం, రహదారి సౌకర్యాలు తదితర అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే విధంగా అన్ని వసతులతో ఆధునిక పాఠశాల నిర్మాణం చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం యంగ్ ఇంటిగ్రేటెడ్ స్కూల్, కేంద్రీయ విద్యాలయం నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ మేరకు గురువారం స్థల పరిశీలన చేయడం జరిగిందని, పాఠశాల నిర్మాణానికి అవసరమైన అన్ని సదుపాయాలను సమగ్రంగా ప్రణాళికాబద్ధంగా అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, జగిత్యాల రూరల్ తహసీల్దార్ హకీమ్, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గోసేవ దురంధర బిరుదును అందుకున్న బ్రహ్మశ్రీ దయానంద్‌శర్మ

**-జమ్మలమడుగు అఖిల భారతీయ మాహా సంఘం వారిచే దయానంద్‌శర్మ దంపతులకు ఘనంగా సత్కారం**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మే 21 :** జమ్మలమడుగు అఖిల భారతీయ మహా సంఘం ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన గ్రామ పురోహితులు బ్రహ్మశ్రీ దయానందశర్మ గోసేవ దురంధర బిరుదును అందుకున్నారు.జమ్మల మడుగు అఖిల భారతీయ మాహా సంఘం ఆధ్వర్యంలో విద్యాసభలు పెద్ద ఎత్తున నిర్వహించి పంచాంగ కర్తలను గుర్తించి శ్రీగురు పురస్కారాలు ఇచ్చి ఘనంగా సత్కరించి అందజేశారు, అందులో భాగంగా టీడీపీ రాష్ట్రీయ సంస్కృత విద్యాపీఠం గౌరవ ఉపకుల పతి జిఎస్ఆర్ కృష్ణమూర్తి ఆంధ్ర ప్రదేశ్ ఏబీవీఎం అధ్యక్షులు ఇంద్రగంటి ప్రసాద శర్మ,సంస్కృత భాషలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత శ్రీరంగాచార్యులు ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన రాచర్ల దయానంద్‌శర్మ ఇందిరా దంపతులకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి గోసేవ దురంధర బిరుదు ప్రధానం చేశారు.దురంధర అంటే కష్టతరమైన కార్యమును బార మని భావింపక విజయవంతం చేయ వాడని అర్థంగో సేవ ఎన్నో కష్టములతో కూడుకున్నది గోవుదయకు ప్రతీక బ్రహ్మశ్రీ దయానంద్‌శర్మ సార్థక బిరుదాంకితులయ్యారు.గోసేవ దురంధర బిరుదు అందుకున్న బ్రహ్మశ్రీ దయానందశర్మను ఇందిర దంపతులను బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వర శర్మ సత్సంగ సదనం శ్రీశ్రీశ్రీ సరస్వతి గోవిందరాజులచారి టేబుల్ ట్రస్ట్ అధ్యక్షులు బ్రహ్మచారి లక్ష్మారెడ్డి కార్య దర్శి నగుభోతూ శ్రీనివాస్ గుప్త గంప నాగేంద్రంగుప్తా రామిరెడ్డిసారులు సత్కరించారు అభినందించారు.

# ఎట్టకేలకు ధర్మ కాంట రిపేర్

**-నిరుపయోగంగా ధర్మ కాంట అనే శీర్షికతో చురకలు సాయంకాలం దినపత్రికలో తేదీ 13-05-2026న వచ్చిన వార్తకు స్పందన**

**-ధర్మ కాంటను ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 21 :** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాంల వద్ద ధర్మకాంటను ఎట్టకేలకు ఏఎంసీ చైర్మన్ షేక్ సాభేరా బేగం గురువారం ప్రారంభించారు.గోదాంల వద్ద ధర్మ కంట గత రెండు సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉందని దీంతో రైతులు ఇబ్బందులకు గురి అవుతున్నారని వెంటనే పరిష్కరించాలని లేనియెడల రైతులతో కలిసి ధర్నాకు దిగుతామని ఆర్కే ప్రొడక్షన్ ఆఫ్ లీగల్ అండ్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ రాష్ట్ర డిప్యూటీ చైర్మన్ మహమ్మద్ లాలా ఎ ఎం సి చైర్మన్ షేక్ సభేరా భేగం గౌస్‌తో జిల్లా కలెక్టర్‌తో సంబంధిత అధికారులతో ఫోను ద్వారా మాట్లాడారు,స్పందించిన అధికారులు గత మూడు రోజులుగా మెకానిక్ తన సిబ్బందితో కలిసి బాగు చేశారు గురువారం ఏఎంసి చైర్మన్ షేక్ సభేరా బేగంతో పాటు బొప్పాపూర్




సర్పంచ్ ఇల్లందుల గీతాంజలి శ్రీనివాసరెడ్డి,ఉప సర్పంచ్ కొండాపురం వెంకట్ రెడ్డి,ఏఎంసీ వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి డైరెక్టర్లు గుల్లపల్లి లక్ష్మారెడ్డి,శ్రీనివాస్ యాదవ్ సత్యం రెడ్డి, గంట లక్ష్మి బుచ్చగౌడ్,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పద్మారెడ్డిలు కలిసి ప్రారంభించారు,ధర్మ కాంటను ప్రారంభించడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.రైతులు లాలాబాయికి వారి టీమ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మే 21 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దివంగత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ చిత్రపటానికి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎస్కే సాబేరాబేగం గురువారం పూలమాలవేశారు అనంతరం ఆమె మాట్లాడుతూ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీహయాంలోనే ఐటీ రంగం అభివృద్ధి చెందిందని ఇప్పటి ఏఐ టెక్నాలజీకి దీటుగా ఆనాడే ఐటీరంగంలో విప్లవనాత్మకమైన మార్పులు తేవడం జరిగిందన్నారు గ్రామపంచాయతీలకు నేరుగా జవహర్ రోజ్ గార్ యోజన నిధులను అందించిన ఘనత ఆయనదేనన్నారు పేదవారిపట్ల ఆయనకున్న ఆదరణ మరువలేనిదని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాడి రామ్ రెడ్డి సర్పంచ్ కల్లూరి బాపిరెడ్డి డైరెక్టర్లు లక్ష్మారెడ్డి మెండే శ్రీనివాస్.గంట చిన్న లక్ష్మి. నాయకులు షేక్ గౌస్ కొండాపురం శ్రీనివాస్ రెడ్డి వార్డ్ నెంబర్ అంతర్పుల గోపాల్ తిరుపతిగౌడ్ లచ్చిరెడ్డి బూమ్ రెడ్డి మాదాసు బాబు శ్రీపాల్ రెడ్డి గుర్రం రాములు పద్మారెడ్డి వెంకటేష్ గౌడ్ షకీల్ పాల్గొన్నారు.రాచర్ల గొల్లపల్లిలో ఘనంగా రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి వేడుకలు భారత మాజీ ప్రధాని, దివంగత నేత రాజీవ్‌గాంధీ 35వ వర్ధంతి కార్యక్రమం రాజన్న సిరిసిల్ల జిల్లాఎల్లారెడ్డిపేట మండలం రాచర్లగొల్లపల్లి బస్టాండ్లో ఘనంగా నిర్వహించబడింది. రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఎస్ కే సాహెబ్ గారి ఆధ్వర్యంలో ఈ వర్ధంతి కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది.

**ముఖ్య విశేషాలు:**

ఈ సందర్భంగా గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.దేశ సాంకేతిక రంగానికి, యువతకు రాజీవ్ గాంధీ చేసిన సేవలను ఈ సందర్భంగా నాయకులు స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వంగ గిరిధర్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మశికం దత్తాద్రి గౌడ్ చేపూరి రాజేశం గుప్తా ముద్రకోలా సాయి ప్రేమ్ గుర్రాల రాజు రెడ్డి జనార్దన్ చల్ల పద్మ రెడ్డి అందె బాబయ్య దాసరి శ్రీనివాస్ వార్డ్ సభ్యులు అందె చెంద్రం గుర్రాల సత్తిరెడ్డి . బండి పరశురాములు. సత్తిరెడ్డి. లక్ష్మణ. జనార్ధన.స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పెద్దపల్లి రైల్వే స్టేషన్‌లో

# యూరియా సరఫరా,ధాన్యం రవాణాపై సమీక్ష



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 21 :** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి రైల్వే స్టేషన్‌లో యూరియా బస్తాల అన్‌లోడింగ్ ప్రాంతాన్ని పెద్దపల్లి డిసిపి బి.రామ్ రెడ్డి సందర్శించి అక్కడి పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలిం చారు.ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో పాటు హమాలీలతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని పరిష్కార చర్యలపై చర్చించారు.ప్రస్తుతం వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం రవాణా కోసం అధిక సంఖ్యలో లారీలను వినియోగిస్తున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం నుంచి సరఫరా అవు తున్న యూరియా ఎరువుల రవాణాకు ఇబ్బందులు ఏర్పడుతు న్నాయి.ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని రెవెన్యూ, వ్యవసాయ శాఖ తదితర ప్రభుత్వ శాఖల అధికారులతో పాటు పెద్దపల్లి, రామగుండం, మంచిర్యాల, కరీంనగర్ ప్రాంతాలకు చెందిన లారీ అసోసియే షన్ ప్రతినిధులతో డిసిపి మాట్లాడారు. వరి,మొక్కజొన్న రవాణా ఎటువంటి ఆటంకం లేకుండా కొనసాగడంతో పాటు రైతులకుఅవసరమైన యూరియా సరఫరా కూడా నిలిచిపోకుండా సమన్వయంతో చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. యూరియా బస్తాల సరఫరా ప్రక్రియలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు పరస్పర సహకారంతో పనిచేయాలని తెలిపారు.అదేవిధంగా రైల్వే వ్యాగన్ల నుంచి యూరియా బస్తాలను లారీలలోకి ఎక్కిస్తున్న హమాలీల దాహార్తిని తీర్చేందుకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఈ చలివేంద్రాన్ని పెద్దపల్లి డిసిపి శ్రీ బి.రామ్ రెడ్డి సంబంధిత అధికారులతో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్,ఎస్సై నరేష్, వివిధ శాఖల అధికారులు,లారీ అసోసియేషన్ ప్రతినిధులు, హమాలీలు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే చట్టపరమైన చర్యలు తప్పవు

**-మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (మంచిర్యాల) మే 21 :** రైతులకు నకిలీ విత్తనాలు,ఎరువులు అందజేస్తే వాటిని విక్రయించిన డీలర్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్ పేర్కొన్నారు. మంచిర్యాల డివిజన్ పరిధిలోని విత్తనాలు,ఎరువుల డీలర్లకు గురువారం గుడిపేట గ్రామంలోని రైతు వేదికలో నకిలీ విత్తనాల నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీలర్లు ఏ విధంగా బాధ్యత వహించాలి,నిబంధనలు ఉల్లంఘిస్తే ఎలాంటి చట్టపరమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందనే అంశాలపై పోలీసు,వ్యవసాయ శాఖల సమన్వయంతో అవగాహన కల్పించారు. అంతేకాకుండా నకిలీ విత్తనాలు విక్రయించిన డీలర్లతో పాటు తయారీ కంపెనీలపై కూడా కఠినచర్యలు తీసుకునేలా ఉన్న చట్టాల గురించి వివరించారు.ఈ సందర్భంగా మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్ మాట్లాడుతూ,డీలర్లు తమ షాపులకు సంబంధించిన లైసెన్సులు తప్పనిసరిగా కలిగి ఉండాలని తెలిపారు.షాపులో ఉన్న స్టాక్‌ను రోజువారీగా నమోదు చేయడంతో పాటు విత్తనాలు,పురుగుల మందులు, ఎరువులకు సంబంధించిన స్టాక్ రిజిస్టర్,బిల్లు బుక్ తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు.రైతులకు ఇచ్చే ప్రతి బిల్లుపై రైతు సంతకం తప్పనిసరిగా తీసుకోవాలని,ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయించరాదని తెలిపారు.ఫర్టిలైజర్లు,పెస్టిసైడ్స్‌కు సంబంధించిన ఫారమ్‌లు,పీసీలు లైసెన్సులో తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని సూచించారు. విత్తనాలకు సంబంధించిన సోర్స్ సర్టిఫికెట్లు అందుబాటులో ఉంచాలని, షాపులో ఉన్న సరుకు మరియు స్టాక్ రిజిస్టర్ మధ్య ఎలాంటి తేడాలు లేకుండా చూసుకోవాలని తెలిపారు. గడువు ముగిసిన విత్తనాలు, ఎరువులు విక్రయించరాదని హెచ్చరించారు.ప్రతి స్టాక్ రిజిస్టర్, బిల్లు బుక్‌పై మండల వ్యవసాయ అధికారి చేత అటెస్టేషన్ చేయించుకోవాలని, ప్రతి 15 రోజులకు ఒకసారి స్టాక్ రిపోర్టును మండల వ్యవసాయ అధికారి కార్యాలయానికి పంపించాలని సూచించారు.ఈ కార్య క్రమంలో సీఐ రమణమూర్తి, హాజీపూర్ ఎస్సై కిరణ్ కుమార్, లక్షెట్టిపేట ఎస్సై సురేష్ కుమార్, జన్నారం ఎస్సై ఉదయ్ కిరణ్,వ్యవసాయ శాఖ అధికారులు, డీలర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 21 :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థు ల సంఖ్య పెంచాలి అని మంథని మండలం కన్నాల సర్పంచ్ గుడిసె గట్టయ్య అన్నారు.కన్నాల జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో అంగన్వాడీ, మాతృ కమిటీల ఉమ్మడి సమావేశం కన్నాల (మంథని)కన్నాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం అంగన్వాడీ మరియు మాతృ కమిటీ సభ్యుల ఉమ్మడి అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. హరి ప్రసాద్ అధ్యక్షత వహించగా, కన్నాల గ్రామసర్పంచ్ గుడిసె.గట్టయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.



పాఠశాల ఇన్ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు కె. శ్రీనివాస్ పర్యవేక్షణలో ఈ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ముఖ్యంగా పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడం,ప్రభుత్వ పాఠశాల ల్లో అందుతున్న నాణ్యమైన విద్యపై గ్రామంలో విస్తృత అవగాహన కల్పించడం వంటి పలు కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.సమావేశంలోని ముఖ్య నిర్ణయాలు తీసుకున్నారు. రాబోయే విద్యాసంవత్సరానికి పాఠశాలలో కొత్త అడ్మిషన్లను భారీగా పెంచడానికి అంగన్వాడీ, మాతృ కమిటీ సభ్యులు సమిష్టిగా కృషి చేయాలి అని సర్పంచ్ గట్టయ్య పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న డిజిటల్ విద్య, వసతులు, మధ్యాహ్న భోజన పథకం ప్రాధాన్యతను ప్రతి ఇంటికి వెళ్లి తల్లిదండ్రులకు వివరించాల్సిన బాధ్యత మనపై ఉంది.

సమన్వయం: పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు, తల్లులు సమన్వయంతో పనిచేసి కన్నాల పాఠశాలను జిల్లాలోనే ఆదర్శంగా తీర్చిదిద్దాలని సర్పంచ్ గుడిసె గట్టయ్య మరియు హెడ్మాస్టర్ ఎన్. హరి ప్రసాద్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, అంగన్వాడీ నిర్వాహకులు, మాతృ కమిటీ ప్రతినిధులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేసిన బీజేపీ నాయకులు

**చురకలు విలేఖరి వీణవంక మే 21 :** వీణవంక మండలంలోవరి ధాన్యం,మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు,జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు వీణవంక మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో తహసీల్దార్ రాజమల్లు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కొనుగోలు ప్రక్రియలో అధికారులు,మిల్లర్లు కలిసి రైతులను "బి-కేటగిరి" పేరుతో ఇబ్బందులకు గురిచేస్తూ అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. మొక్కజొన్న రైతులను మార్కెట్లో మొక్కలు ఫుల్ ఉన్నాయి కాబట్టి మార్కెట్కు తీసుకురావద్దని ఇబ్బందికి గురి చేస్తున్న అధికారులు మొక్కలు ఎక్కడికక్కడే ఉన్నాయి కాబట్టి వెంటనే వాటిని ప్రభుత్వం కొనుగోలు చేయాలని ,అధికారుల నిర్లక్ష్యం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు.రైతుల పట్ల నిర్లక్ష్య వైఖరి కొనసాగితే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.వీణవంక ప్రధాన సమస్య ఇసుక లారీలు వల్ల రోడ్లు దుమ్ము దులితో ప్రజలు అనారోగ్యబారిన పడుతున్నారు. ఇసుక రీచ్ బంద్ చేసే విధంగా చూడాలని అధికారులను కోరారు. మండలంలోని ఇందిరమ్మ ఇండ్లకు సామాన్యుడు ఇల్లు కట్టుకున్న గాని మన మానేరు ఇసుక మనకే బంగారం కన్నా పిరమైపోయినదనీ తహసీల్దార్ రాజ మల్లు చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లాకార్యదర్శి నరసింహ రాజు,ఐటీ కన్వీనర్ వినోద్ జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ దాసరి భాస్కర్, ప్రధాన కార్యదర్శి ఉడుత కుమార్, కిసాన్ మోర్చా అధ్యక్షులు అప్పని కొమురయ్య, మండలం ఉపాధ్యక్షులు స్వామి,మండల కార్యదర్శి ఎల్లా గౌడ్, సీనియర్ నాయకులు దామో దర్,రాజు, దాసారపు అశోక్,నాగుల శ్రీనివాస్, కంకణాల వెంకటరెడ్డి పాల్గొన్నారు.



# విద్యార్థులు వేసవి శిక్షణా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

## -జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**చురకలు ప్రతినిధి,నిర్మల్, మే, 21 :** వేసవి శిక్షణా శిబిరాలను విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. నిర్మల్ జిల్లా మామడ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవి) లో కొనసాగుతున్న వేసవి శిక్షణా శిబిరాన్ని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా గురువారం సందర్శించారు.ఈ సందర్భంగా క్యాంప్‌లో విద్యార్థినులకు నేర్పిస్తున్న వివిధ రకాల నైపుణ్యాలను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,



సమ్మర్ క్యాంప్ ల ద్వారా విద్యార్థులకు డాన్స్,పాటలు,యోగా,పెయింటింగ్, ఆటలు,కళలు తదితర అంశాల్లో శిక్షణ ఇస్తారని,విద్యార్థులు ఈ అవకాశం ఉపయోగించుకోవాలని అన్నారు. విద్యార్థులకు కలెక్టర్ స్వయంగా ప్రయోగాత్మకంగా పాఠాలు బోధించారు. కేవలం పుస్తకాల్లోని చదువే కాకుండా, నిత్య జీవితంలో విషయాలను ఎలా అర్థం చేసుకోవాలో ఉదాహరణలతో వివరించారు.అనంతరం విద్యార్థినులకు కొన్ని ప్రశ్నలు వేసి,వారి విద్యా సామర్థ్యాలు, నైపుణ్యాలను పరీక్షించారు. బాలికలు ఉత్సాహంగా సమాధానాలు చెప్పడంతో వారిని ప్రత్యేకంగా అభినందించారు. వేసవి సెలవులను వృథా చేయకుండా, ఇలాంటి శిక్షణా శిబిరాల ద్వారా కొత్త విషయాలను నేర్చుకుని ఉత్తమ భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆయన సూచించారు. విద్యార్థినుల భద్రత, వారికి అందుతున్న వసతులు, తాగునీరు మరియు భోజన సదుపాయాలపై పాఠశాల సిబ్బందిని అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి భోజన్న, తహసిల్దార్ శ్రీనివాస్, ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# కోనాపూర్ దగ్ధమైన తాటిచెట్లు

**చురకలు విలేకరి, కొడిమ్యాల, మే 21 :** కొడిమ్యాల మండలంలోని కోనాపూర్ గ్రామంలో గల చెరువు కట్ట కింద ఉన్న ఈత చెట్ల వనంలో ప్రమాదవశాత్తు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పును అంటించారు. దాదాపు రెండు వేలకు పైగా ఈత చెట్లు కాలిపోయాయి. అది గమనించిన గ్రామస్తులు ఆ మంటలను ఆర్పే ప్రయత్నం చేసి, ఈ విషయాన్ని వెంటనే ఫారెస్ట్ ఎస్ఆర్ఓ మొయినుద్దీన్కు సమాచారం అందించారు. వెంటనే



ఆయన స్పందించి తన దగ్గర ఉన్న నిప్పు ఆర్పే పరికరాలను మిషన్లను ఇచ్చి తన బృందాన్ని వెంటనే పంపించి ఆ మంటలను పూర్తిస్థాయిలో అదుపు చేశారు. సమయానికి స్పందించిన ఎఫ్టార్ మోహినుద్దీన్ ను గ్రామస్తులు అభినందించారు.

# రైతులు సన్న వరి రకాలను సాగు చేయాలి



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల,మే 21 :** రైతులు సన్న వరి రకాలను సాగు చేయాలని వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ ఎన్. మహేష్ రైతులకు సూచించారు. గురువారం మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం లోని గోపాల్ నగర్ గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో పాల్గొని వరి సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రధానంగా మార్కెటింగ్ కు సన్నబరి రకం అనువుగా ఉంటుందన్నారు. యూరియా ఎరువుల వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పంటల వైవిధ్యీకరణ ద్వారా రైతులు అధిక లాభాలు పొందవచ్చని అన్నారు. వ్యవసాయ అధికారి సుష్మ సహజ వ్యవసాయం ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శంకర్, సర్పంచ్ నర్సయ్య, పలువురు రైతులు పాల్గొన్నారు.

# హోమ్ గార్డ్ కుటుంబానికి ఇన్సూరెన్స్ చెక్ అందజేత

## -30 లక్షల ఇన్సూరెన్స్ చెక్ యాక్సిస్ బ్యాంక్ యాజమాన్యం జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే చేతుల మీదుగా దేవయ్య కుటుంబానికి అందజేత



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 21 :** జిల్లా ఎస్పి కార్యాలయంలోని డిసిర్బీలో విధులు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదంలో మరణించిన హోమ్ గార్డ్ దేవయ్య యాక్సిస్ బ్యాంక్ లో సాలరీ అకౌంట్ ఉన్నందున యాక్సిడెంటల్ డెత్ కింద మంజూరు కాబడిన 30 లక్షల ఇన్సూరెన్స్ చెక్ యాక్సిస్ బ్యాంక్ యాజమాన్యం జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే చేతుల మీదుగాదేవయ్య కుటుంబ సభ్యులకు గురువారం అందజేశారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ....విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేసిన హోమ్ గార్డ్ దేవయ్య మరణం పోలీస్ శాఖకు తీరని లోటని,దేవయ్య కుటుంబ సభ్యులకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.పోలీస్ సిబ్బంది,హోమ్ గార్డులు తమ విధులను నిర్వర్తించే సమయంలో భద్రతా చర్యలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈకార్యక్రమంలో డిఎస్పీలో నాగేంద్రచారి,వెంకటేశ్వర్లు, ఆర్.ఐ రమేష్, యాక్సిస్ బ్యాంక్ యాజమాన్యం, దేవయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఐఎండబ్ల్యుఎఫ్ జాతీయ కౌన్సిల్ మెంబర్‌గా మోట పలుకుల రమేష్

## -హర్షం వ్యక్తం చేసిన ఏఐటీయూసీ నాయకులు



**చురకలు ప్రతినిధి,జయశంకర్ భూపాలపల్లి, మే 21 :** ఒడిస్సా రాష్ట్రంలోని పూరీ నగరంలో ఇండియన్ మైన్ వర్కర్స్ ఫెడరేషన్ (ఐ ఎం డబ్ల్యూ ఎఫ్)14వ జాతీయ మహాసభలు ఘనంగా జరిగాయి. ఈ మహాసభల్లో (ఐ ఎం డబ్ల్యూ ఎఫ్) జాతీయ కౌన్సిల్ మెంబర్ గా భూపాలపల్లి ఏరియా బ్రాంచ్ సెక్రటరీ మోటాపలుకుల రమేష్ ఎన్నికయ్యారు. జాతీయ స్థాయిలో తెలంగాణ రాష్ట్రం నుండి భూపాలపల్లి బ్రాంచ్ సెక్రటరీ మోట పలుకుల రమేష్ జాతీయ కౌన్సిల్ గా ఎన్నిక కావడం పట్ల భూపాలపల్లి ఏఐటియుసి నాయకత్వం హర్షం వ్యక్తం చేశారు. మోట పలుకుల రమేష్ సింగరేణి సమస్యలపై నిత్యం పోరాడుతూ అనేక సమస్యలపై పోరాటాలు నిర్వహించిన నాయకుడిగా మంచి గుర్తింపు ఉంది. రాబోయే రోజుల్లో సింగరేణి కార్మిక సమస్యలపై మరింత పోరాటం చేయాలని ఏఐటీయూసీ నాయకులు ఆకాంక్షించారు. ఈ మహాసభల్లో ఆసిఫ్ పాషా, కరీముల్లా,పి. శ్రీనివాస్, డి. శ్రీనివాస్, అహ్మద్ ఖాన్ పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**-కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెనువెంటనే మిల్లులకు తరలించాలి**
**-జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత**



**చురకలు విలేకరి, మల్యాల, మే 21 :** ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెనువెంటనే మిల్లులకు తరలించాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత అన్నారు.గురువారం మల్యాల మండల కేంద్రం,మల్యాల మండలంలోని మానల గ్రామం లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలు మరియు కొడిమ్యాల మండల కేంద్రంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కేంద్రాలలో జరుగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియనుప్రత్యక్షంగా పరిశీలించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేగంగా కొనుగోలు ప్రక్రియను కొనసాగించాలని అధికారులకు సూచించారు.కేంద్రాలలో హమలీలు తగిన సంఖ్యలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ధాన్యం లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేసి లారీలను ఆలస్యం లేకుండా మిల్లులకు తరలించాలని ఆదేశించారు.ట్రక్ షీట్ నమోదు, ట్యాబ్ ఎంట్రీలు వంటి అన్ని డాక్యుమెంటేషన్ పనులను సమయానికి పూర్తి చేయాలని,ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాలలో పారదర్శకత పాటించడంతో పాటు రైతులకు సరైన సమాచారం అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు సమయంలో తేమ శాతం, నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పరిశీలించాలని, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఎటువంటి అవకతవకలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్,డిటి, సంబంధిత శాఖల అధికారులు,సిబ్బంది ,కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# ప్రీ ప్రైమరీ విద్య పిల్లల భవిష్యత్తుకు పునాది

**-రాయికల్ మున్సిపల్ వైస్ చైర్మన్ తురగ సౌజన్య శ్రీధర్ రెడ్డి**



**చురకలు విలేకరి, రాయికల్, మే 21 :** అంగన్వాడి ప్రీ ప్రైమరీ విద్యతో పిల్లల భవిష్యత్తుకు పునాది వేస్తుందని మున్సిపల్ వైస్ చైర్మన్ తురగ సౌజన్య శ్రీధర్ రెడ్డి అన్నారు.రాయికల్ పట్టణంలో నాలుగో వార్డ్ లోని అంగన్వాడి కేంద్రంలో అన్నప్రసాదన,చిన్నారుల ఫిజికల్ టెస్టులను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ వైస్ చైర్మన్ సౌజన్య శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ చిన్నారుల ప్రైమరీ విద్య అంగన్వాడీలో అభివృద్ధి చెందుతుందని ప్రతి ఒక్కరు అంగన్వాడి కేంద్రాలను వినియోగించుకోవాలని అన్నారు. చిన్నారులకు ఒత్తిడి లేని విద్య,ఆటలు, పాటలు, పరికరాలతో విద్యాబోధనతో చిన్నారులు మేధాశక్తి పెంపొందుతుందన్నారు. వేసవికాలం కాలం నేపథ్యంలో అధిక ఉష్ణోగ్రతతో చిన్నారులు ఆడ దెబ్బ తగలకుండా తల్లిదండ్రులు ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ జయప్రద,సూపర్వైజర్ మమతా, పద్మావతి,అంగన్వాడి ఉపాధ్యాయులు సుమలత,రాజేశ్వరి,పద్మ,ఆయమ్మలు రాజేశ్వరి,సుభద్ర,గర్భిణీలు బాలింతలు ,కిశోర బాలికలు, ప్రీస్కూల్ పిల్లలు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ జనగామ నియోజకవర్గ సభ్యత్వ ఇన్చార్జిగా బండ

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ మే 21 :** బిఆర్ఎస్ పార్టీ జనగామ నియోజకవర్గ సభ్యత్వ ఇన్చార్జిగా ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, సీనియర్ బి ఆర్ ఎస్ నేత బండ శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ అధిష్టానం ప్రకటన విడుదల చేసింది. బండ శ్రీనివాస్ పార్టీ ఆవిర్భావం నుండి క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. ప్రస్తుతం జనగామ నియోజకవర్గం ఎమ్మెల్యేగా పల్ల రాజేశ్వర్ రెడ్డి ఉన్నారు.



ఈ సందర్భంగా బండ శ్రీనివాస్ మాట్లాడుతూ తనను నియమించిన పార్టీ అధినేత కెసిఆర్, కేటీఆర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వ వ్యతిరేక పవనాలు బలంగా వీస్తున్నాయని ప్రజలంతా బిఆర్ఎస్ వైపు చూస్తున్నారని తెలిపారు. క్షేత్రస్థాయిలో బిఆర్ఎస్ పార్టీకి ఉన్న బలం ఏ పార్టీకి కూడా లేదని స్పష్టం చేశారు. లక్షలాది కార్యకర్తల బలం తమ పార్టీకి ఉందన్నారు. ఈసారి కొత్త టెక్నాలజీ ద్వారా మొబైల్ యాప్ ద్వారా సభ్యత్వ సేకరణ ఉందని, గ్రామ గ్రామాన పార్టీ సభ్యత్వం ఒక ఉద్యమంలా చేస్తామని బండ తెలిపారు. పార్టీ సభ్యత్వం తీసుకున్న అందరికీ గుర్తింపు కార్డులు కూడా ఇవ్వనున్నట్టు వెల్లడించారు.

# హుజురాబాద్‌లో 2 బి హెచ్ కె అర్హులకే ఇవ్వాలి

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ మే 21 :** హుజూరాబాద్ మున్సిపాలిటీలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల ఎంపిక ప్రక్రియలో జరుగుతున్న లోపాలను సరిదిద్ది వెంటనే ఇండ్లు పంపిణి చేయాలని మున్సిపల్ కమిషనర్ కిషన్ గారికి వినతి పత్రాన్ని 3వ వార్డు కౌన్సిలర్ గందె శ్రీనివాస్, 4వ వార్డు కౌన్సిలర్ ప్రతాప్ తార తిరుమల్ రెడ్డి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నిజమైన అర్హులకు ఇళ్లు అందకుండా, ఇప్పటికే సొంత ఇల్లు ఉన్నవారికి లేదా ఒకే కుటుంబానికి చెందిన పలువురికి ఇండ్లు కేటాయించడం బాధాకరమన్నారు.అనాథలు, వికలాంగులు, వితంతువులు వంటి నిరుపేద వర్గాలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన పేదలకు న్యాయం జరిగేలా మళ్లీ సర్వే నిర్వహించి పారదర్శకంగా



ఇండ్లను కేటాయించాలని కమిషనర్‌ను కోరినట్లు తెలిపారు. ప్రజలలో అనుమానాలు లేకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## డీలర్లు ప్రభుత్వ నిబంధనలను తప్పక పాటించాలి



**చురకలు విలేకరి, కొడిమ్యాల, మే 21 :** డీలర్లు ప్రభుత్వ నిబంధనలను తప్పక పాటించాలని మండల వ్యవసాయ అధికారులు పి.జ్యోతి అన్నారు. కొడిమ్యాల రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి పి.జ్యోతి మండలంలో గల సీడ్, ఫెర్టిలైజర్ డీలర్స్, వాలంటీర్లకు యూరియా యాప్ మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డీలర్స్ నిబంధనలు పాటించాలని సూచించారు. వానకాలం సమీపిస్తున్నందున ప్రతి డీలర్ తప్పనిసరిగా స్టాక్ బోర్డు, ప్రైస్ బోర్డులు ప్రదర్శించాలని, రైతులకి బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం వరి సన్న రకాలు సాగు కు ప్రాముఖ్యత ఇస్తున్నందున, డీలర్స్ నాణ్య మైన సన్న రకాలను రైతులకి అందుబాటులో ఉంచాలన్నారు. నిబంధనలు అనుకూలంగా నడుచుకోవాలని, అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల డీలర్స్, ఏఈఓ లు పాల్గొన్నారు.

## కుల గణనపై సుప్రీం కోర్టు తీర్పు చారిత్రాత్మకం

**-టీబిసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు హరి అశోక్ కుమార్**



**చురకలు విలేకరి, జగిత్యాల, మే 21 :** జన గణనలో కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంకు వ్యతిరేకంగా సుప్రీం కోర్టులో దాఖలైన రిట్ పిటిషన్లను సుప్రీంకోర్టు ధర్మాసనం కొట్టివేయడం పట్ల టీభీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు హరిఅశోక్ కుమార్ హర్షం వ్యక్తం చేస్తూ ఇది చారిత్రక విజయమని కొనియాడారు.గురువారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ భవన్‌లో ఆయన జిల్లా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడారు.సమాజంలో వెనుక బడిన కులాలు విద్య, ఉద్యోగ, ఆర్థిక, సామాజిక అభివృద్ధికి చర్యలు తీసుకోవడానికి ఈ లెక్కలు అవసరమని, ఏ కులం ఏ రంగంలో వెనుక బడి ఉందో దాని అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకునే నిర్ణయాలకు కులాల లెక్కలు చాలా అవసరమని సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసిందన్నారు.సమావేశంలో జిల్లా అధ్యక్షులు కొండ లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగం భాస్కర్, రాష్ట్ర కార్యదర్శి బండారి విజయ్,జిల్లా యువజన అధ్యక్షులు కూసరి అనిల్ కుమార్,జిల్లా మహిళా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి,పట్టణ అధ్యక్షురాలు సింగం పద్మ,లీగల్ సెల్ అధ్యక్షులు పుప్పాల సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా మండలస్థాయి క్రీడా పోటీలు



**చురకలు విలేకరి ఎండపల్లి మే 21 :** ఎండపల్లి మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక,99 రోజుల కార్యాచరణలో భాగంగా యూత్ అండ్ స్పోర్ట్స్ వారోత్సవాలను పురస్కరించుకుని మండల స్థాయి క్రీడా పోటీలు ఉత్సాహంగా నిర్వహించారు.మండలంలోని వివిధ గ్రామాల యువత పెద్ద సంఖ్యలో పాల్గొని క్రీడా స్ఫూర్తిని చాటారు.ఈ సందర్భంగా చెస్,క్యారమ్,వాలీబాల్ పోటీలను నిర్వహించగా 25 ఏళ్లలోపు యువకులు తమ ప్రతిభను ప్రదర్శించారు.స్థానిక సర్పంచ్ క్రీడలను ప్రారంభించి యువతను ఉత్సాహపరిచారు. అధికారులు మాట్లాడుతూ క్రీడలు యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడలవైపు ఆకర్షితులు కావాలని సూచించారు .పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులను అభినందిస్తూ భవిష్యత్తు లో జిల్లా,రాష్ట్ర స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కృపాకర్,ఎంఈఓ హరికృష్ణ, సర్పంచ్ మారం సునీత,కార్యదర్శి కొమురయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు కృష్ణవేణి,భూమేష్,విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ రైతులకు చేసింది శూన్యం

## -బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, మే 21:** తెలంగాణ రాష్ట్రంలో రైతులకు మోసపూరిత హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ గడిచిన రెండున్నర సంవత్సరాల కాలంలో రైతులకు చేసింది శూన్యమేనని బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆరోపించారు. గురువారం ఆయన మంచిర్యాల జిల్లాలోని నెన్నెల్ మండలంలో గల గొల్లపల్లి,జోగాపూర్, గంగారం గ్రామాల్లోని వరిధాన్యం కల్లాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు.కెసిఆర్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన అనేక పథకాలను ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఆవేదన చెందారు.రైతు భరోసా పేరిట ఎకరానికి రూ 16 వేలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మూడుసార్లు రైతు భరోసా పథకాన్ని ఎగ్గొట్టిందని ఎద్దేవా చేశారు.సన్నబరిధాన్యానికి క్వింటాలుకు. 500 బోనసిస్తామని బోగస్ మాటలు చెప్పిన ఘనత కాంగ్రెస్‌పార్టీకి దక్కు తుందని విమర్శించారు.ఢిల్లీకి కప్పం కట్టడంలో బిజీగా ఉన్న కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు ఈ యాసంగి వరి ధాన్యం కల్లాల్లో కమీలిపోతున్న కనీసం కనికరం చూపడం లేదన్నారు. రైతుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు,బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఏసిలలో ఎంజాయ్ చేస్తున్నారని విమర్శించారు.కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి మోస పోయిన రైతులు మాత్రం ఎండకు ఎండుతున్నారని, ప్రాణాలు సైతం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి రైతుల వరి ధాన్యాన్ని ఎలాంటి ఆంక్షలు లేకుండా తక్షణమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతుల పక్షాన ఎలాంటి పోరాటానికైనా వెనుకాడబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మేకల మల్లేష్, వైస్ చైర్మన్ కొయ్యడ శ్రీనివాస్ గౌడ్,గొల్లపల్లి సర్పంచ్ జాడి లక్ష్మీనారాయణ,ఉప సర్పంచ్ మొగిలి, జోగాపూర్ ఉప సర్పంచ్ సుమలత శ్యాం,టిఆర్ఎస్ నాయకులు రామ్ చందర్,సంతోషం ప్రతాపరెడ్డి, పంజాల సాగర్ గౌడ్,ఇందూరి రమేష్, తిరుపతి గౌడ్,శివ,జాడిశంకర్, రాజేష్, ఉష అన్న తదితరులు పాల్గొన్నారు.

# 48 గంటల్లో చోరీ కేసు ఛేదన



## -మైనర్ నిందితుడు అరెస్ట్

**చురకలు ప్రతినిధి కోరుట్ల, మే,21 :** కోరుట్ల సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ కే. లక్ష్మీనారాయణ కేసు వివరాలను వెల్లడించారు.మాదాపూర్ గ్రామానికి చెందిన తమ్మిశెట్టి శ్రీను ఈ నెల 17వ తేదీన తన కుటుంబ సభ్యులతో కలిసి స్వగ్రామమైన ప్రకాశం జిల్లాకు పెళ్లి కార్యక్రమానికి వెళ్లి తిరిగి ఇంటికి వచ్చి చూడగా ఇంటి తాళాలు పగులగొట్టి బీరువాలో దాచిపెట్టిన రూ.4 లక్షల నగదు, రూ.20 వేల విలువైన సెల్‌ఫోన్‌ను గుర్తుతెలియని దొంగలు అపహరించినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కోరుట్ల పోలీసులు కేసు నమోదు చేశారు.ఈ కేసును దర్యాప్తు చేసిన సీఐ కే. లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఎస్సై ఎం. చిరంజీవి మరియు ఇద్దరు కానిస్టేబుళ్లతో ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి సుమారు 48 గంటల పాటు నిర్విరామంగా శ్రమించి నాగర్‌కర్నూల్‌కు చెందిన మైనర్ నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.దర్యాప్తులో నిందితుడు గతంలో ఫిర్యాదుదారుడు తమ్మిశెట్టి శ్రీను వద్ద పని చేసిన వ్యక్తిగా గుర్తించారు. తన స్నేహితుడు ఇటీవల బైక్ కొనుగోలు చేయడంతో తాను కూడా బైక్ కొనాలనే ఆశతో జల్సాల కోసం ఈ చోరీకి పాల్పడినట్లు విచారణలో వెల్లడైంది.నిందితుడి వద్ద నుంచి దొంగిలించిన నగదుతో కొనుగోలు చేసిన రూ.1,65,000 విలువైన Yamaha MT-15 బైక్, రూ.1,80,000 నగదు రూ.20 వేల విలువైన సెల్‌ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని జైలుకు తరలించారు. కేసును చాకచక్యంగా ఛేదించిన పోలీసు సిబ్బంది పురుషోత్తం, గట్టు శ్రీనులను డీఎస్పీ రాములు నగదు బహుమతితో అభినందించారు. కేసు దర్యాప్తులో కృషి చేసిన సీఐ లక్ష్మీనారాయణ, ఎస్సై చిరంజీవిలను ప్రశంసించారు.

# గంజాయి సేవిస్తూ పట్టుబడ్డ నలుగురు వ్యక్తులపై కేసు

## -డి అడిక్షన్ సెంటర్‌కు తరలింపు

**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, మే 21:** మంచిర్యాల జిల్లా మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి సేవిస్తూ పట్టుబడ్డ నలుగురు వ్యక్తులను 15 రోజుల పాటు డి అడిక్షన్ సెంటర్ కు తరలించినట్లు ఎస్సై నరేష్ తెలిపారు. గురువారం ఉదయం పట్టణంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన నలుగురు వ్యక్తులను పట్టుకోవడం ప్రయత్నించగా వారు పారిపోయారని తెలిపారు. అప్రమత్తమైన పోలీస్ సిబ్బంది వారిని శాతకర్ణిగా పట్టుకుని పోలీస్ స్టేషన్లో విచారించగా గంజాయి చేయించినట్లు అంగీకరించారని తెలిపారు. దీంతో ఘటన స్థానంలో నిర్వహించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. సదరు వ్యక్తులను మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించగా గంజాయి సేవించినట్లు వైద్యులు ధ్రువీకరించారన్నారు. అనంతరం స్థానిక న్యాయస్థానంలో హాజరుపరచగా



సదరు వ్యక్తులకు న్యాయమూర్తి 15 రోజులపాటు డి అడిక్షన్ కేంద్రానికి తరలించాలని ఆదేశించినట్లు తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై నరేష్ హెచ్చరించారు.

# ఈనెల 23న బుగ్గ హుండీ ఆదాయం లెక్కింపు



## -అదే రోజు కొబ్బరికాయలు, మందమర్రి దుకాణం బహిరంగ వేలం పాట

**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, మే 21:**

ఈనెల 23న శనివారం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం కన్నాల శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం హుండీ ఆదాయాన్ని లెక్కించ నున్నట్లు దేవాదాయ,ధర్మాదాయ అధికారి గుర్రాల బాపురెడ్డి తెలిపారు. ఉదయం 10 గంటలకు హుండీ ఆదాయం లెక్కింపు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.అదే రోజు 11 గంట లకు దేవస్థానం వద్ద కొబ్బరికాయలు, పూజా సామాగ్రి,ప్రసాదం అమ్ముకు నేందుకుగాను దేవాదాయశాఖ అధికారు ల సమక్షంలో బహిరంగ వేలం నిర్వహి స్తున్నట్లు తెలిపారు.ఈ బహిరంగ వేలంలో పాల్గొనే వారు ముందుగా రూ 10 వేలు డిపాజిట్ చెల్లించాలన్నారు. ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంకు ఎకౌంటు పాస్ బుక్, సంతకం చేసిన రెండు బ్యాంకు చెక్కులు, రూ 100 విలువగల బాండ్ పేపర్ సమర్పించి బహిరంగ వేలంలో పాల్గొనాలన్నారు.హెచ్చు పాట దారుడు పాట ముగిసిన వెంటనే 50 శాతం సొమ్మును చెల్లించాల్సి ఉంటుంద న్నారు.అదేరోజు మధ్యాహ్నం మూడు గంటలకు దేవస్థానానికి సంబంధించిన మందమర్రి పట్టణంలోని డోర్ నెంబర్ 64.203,దుకాణం నెంబర్ 2ను కిరాయిపై లీజు ఇచ్చేందుకు గాను బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దుకాణం వేలంపాటలో పాల్గొని వ్యక్తులు ముందుగా రూ 10 వేలు డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుంద న్నారు.ఆధార్ కార్డు,2 పాస్పోర్ట్ సైజు ఫోటోలు అందుబాటులో ఉంచు కోవాలని సూచించారు. వివరాలకు 949300 3495 నెంబర్ లో సంప్రదించాలని సూచించారు.

# నేలకంటి రామస్వామి కళ్ళు దానం



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, మే 21 :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని పాలిటిక్స్ ప్రాంతానికి చెందిన నేల కంటి రామస్వామి (75) వడదెబ్బతో మరణించారు. గురువారం జనత సేవా సమితి సభ్యులు డోలి సుకుమార్ మృతుని కుటుంబ సభ్యుల కు నేత్రదానం కోసం వివరించగా రామస్వామి నేత్రాలను దానం ఇచ్చేందుకు వారు అంగీకరించారు. దీంతో ఎల్ వి ప్రసాద్ ఐ బ్యాంకు టెక్నీషియన్ ప్రదీప్ రామస్వామి కార్నియా ను స్వీకరించారు. నేత్రదానం ద్వారా అందులకు చూపునిచ్చేందుకు ముందుకు వచ్చిన మృతుడు రామస్వామి కుటుంబ సభ్యులు నేల కంటి నగేష్, రాజేందర్, కృష్ణ లను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. రామస్వామి కుటుంబ సభ్యుల స్ఫూర్తితో ప్రజలందరూ మరణానంతరం తమ నేత్ర, అవయవ, శరీర దానాలకు ముందుకు రావాలని జనహిత సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఆడెపు సతీష్ కోరారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవాసమితి సహాయ కార్యదర్శి పెద్ది వినయ్ కుమార్, కార్యవర్గ సభ్యులు డోలి సుకుమార్, ఆడెపు గణేష్ లు పాల్గొన్నారు.

# సముద్ర లింగాపూర్లో బడిబాట



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మే 21 :** గంభీరావుపేట మండలం సముద్రాలింగాపూర్ గ్రామంలో సర్పంచ్ గంగ సాయవ్వ రాజారాం ఆద్వర్యంలో ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ టీచర్లు గంజి ప్రసాద్ విద్యార్థులు కలిసి బడిబాట కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు.

# బాన్సువాడ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జిగా “తోట”



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 21 :** బాన్సువాడ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జిగా రాజన్న సిరిసిల్ల బిఆర్ఎస్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్యను నియమిస్తూ బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నియమిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.బి ఆర్ ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు డిజిటల్ ప్రక్రియలో భాగంగా 119 నియోజక వర్గాలకు ఇన్చార్జిలను కెసిఆర్ గురువారం ప్రకటించారు.